www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025

5

తూర్పుగోదావరి

జిల్లావ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

జిల్లావ్యాప్తంగా శనివారం పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎయిర్‌పోర్ట్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, షాపింగ్‌మాల్స్, లాడ్జీలు, జనసంచార ప్రదేశాలు, ముఖ్య ట్రాఫిక్ కూడళ్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఎక్సైజ్‌లో అది 'మామూలే'

- ప్రతి నెలా అధికారుల వసూళ్లు..?
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు
- బెల్ట్ షాపులపై కొరవడిన నిఘా

ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

జిల్లాలో ఉన్న అన్ని మద్యం షాపుల నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు నెల నెలా భారీగా మామూళ్లు గట్టిగానే వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం మద్యం అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులపై ఉంది. అయితే మద్యం యజమానులు ఇష్టారాజ్యంగా వ్యాపారాలు సాగించుకునేలా ఈ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వ్యాపారులు తమకు నచ్చినట్లుగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. 24 గంటలూ బ్రాందీ అందుబాటులో ఉండే విధంగా విక్రయాలు జరుపుతున్నారు. అంతేకాకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వాటి ద్వారా వ్యాపారాలు జరుపుకుంటున్నారు.

కాకినాడ జిల్లాలో 155 మద్యం దుకాణాలు, 20 బార్లు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 169 షాపులు, 10 బార్లు, తూర్పు గోదావరి జిల్లాలో 154 దుకాణాలు, 19 బార్లు ఉన్నాయి. అలాగే మండలానికి ఒకటి చొప్పున నెల రోజుల క్రితం బిసి సామాజికవర్గాలకు ప్రత్యేకంగా కేటాయించిన షాపులు కూడా అందుబాటులోకి వచ్చాయి. నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకూ మాత్రమే షాపులు తెరచి ఉంచాలి. కానీ పలు దుకాణాలు ఉదయం 8 గంటలకే తెరుస్తున్నారు. రాత్రి 12 గంటల వరకూ అమ్మకాలు జరుపుతున్నారు.

వాస్తవానికి వినియోగదారుడు దుకాణం వద్ద మద్యం బాటిల్‌ను కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాల్సి ఉంది. అయితే సిట్టింగులకు అనుమతి లేకపోయినప్పటికీ పలు దుకాణాల వద్ద మందు బాబులను కూర్చోబెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు. నిబంధనలను



పక్కనపెట్టి కొన్నిచోట్ల అధికారుల అండతో సిట్టింగ్ రూములను నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. పలు షాపుల్లో మద్యం లూజు విక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో మరోవైపు కల్తీ మద్యం అమ్ముతున్నారన్న ఆరోపణలు అనేక చోట్ల వినిపిస్తున్నాయి. కొన్ని మంచి బ్రాండ్లను కొనుగోలు చేస్తున్నప్పటికీ కల్తీ మయంగా ఉన్నాయని మందుబాబులు విమర్శిస్తున్నారు.

మామూళ్లు ఇలా...

మద్యం షాపులు టెండర్లు వేసే ప్రక్రియ నుంచి మొదలుకుని ప్రస్తుతం విక్రయాలు జరుగుతున్న తరుణంలో అధికారులు మామూళ్ల దండుకునే పనిలో నిమగ్నమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ జోక్యంతో కొన్నిచోట్ల అధికార పార్టీ నేతల అనుచరులు లైసెన్సులు పొందగా, చాలాచోట్ల కొత్తవారికి అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్స్ తగిలినందుకుగాను ఒక్కో షాపు నుంచి రూ.లక్ష వరకు వసూలు చేసినట్లు సమాచారం. అలాగే ఎంఎల్‌సి ఎన్నికలు, వివిధ ముఖ్యమైన రోజుల్లో డ్రై డేలు సందర్భంగా షాపు మూసి ఉన్నప్పటికీ తెర వెనుక నుంచి అమ్మకాలు జరుపుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. వీటిపై ఫిర్యాదులు వెళుతున్నా అధికారులు అటువైపు వెళ్లి మామూళ్లు తీసుకొచ్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక నెలనెలా క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకూ ఎక్సైజ్ శాఖతోపాటు దానికి అనుబంధంగా పనిచేస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మామూళ్ల సమర్పించుకుంటున్నామని పేరు చెప్పేందుకు ఇష్టపడని కొందరు మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ప్రతీ నెల క్రమం తప్పకుండా రూ.60 వేలు నుంచి రూ.70 వేల వరకు సంబంధిత శాఖ అధికారులు తీసుకెళుతున్నట్లుగా చెప్పుకొస్తున్నారు. వీరికే కాకుండా లాండ్ ఆర్డర్ పోలీసులు సైతం నెలకు రూ. 20 నుంచి రూ.30 వేలు వరకూ వసూలు చేసి తీసుకుని వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ఈసారి భారీగా కిస్తీ సొమ్ములు పెంచడంతోపాటు నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి మద్యం వ్యాపారాలు లాభసాటిగా లేవని, కానీ ప్రభుత్వ అధికారులకు ప్రతీ నెలా మామూళ్లు సమర్పించుకోవాల్సి వస్తుండడంపై పలువురు వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు వద్ద పెండింగ్ అర్జీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో మొత్తం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, తదితరుల నుంచి మొత్తం 91 అర్జీలను సిఫార్సు చేసినట్లు తెలిపారు. వాటిలో ఇంకా 57 కేసుల పరిష్కార స్థాయి పెండింగ్ విషయమై అధికారులు నుంచి వివరణ కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ద్వారా 27, డిప్యూటీ సిఎం ద్వారా 22, ఇతరుల ద్వారా 42 పరిష్కారం కోసం వచ్చినట్లు తెలిపారు. వాటికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పరిష్కారం చూపాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఏ ఒక్క దరఖాస్తుకూ సరైన కారణాలు లేకుండా పరిష్కారం అయినట్లు ఎండార్స్‌మెంట్ చేయరాదని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, ఆర్‌డిఒ రాణి సుస్మిత, ఆర్.కృష్ణ నాయక్, మండలాల తహశీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి–కడియం

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కడియం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కడియం మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను, జేగురుపాడు గ్రామంలో రూ.49.90 లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. కడియపులంక దోసాలమ్మ కాలనీలో సుమారు రూ.47.10 లక్షల నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులకు, దుళ్ల గ్రామం యర్ర కాలనీలో సుమారు రూ.49.90 లక్షల నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ఎంపిడిఒ కె.రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

శక్తి యాప్ ద్వారా పోలీసుల సహాయం

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

స్థానిక గరిమెళ్ళ సత్యనారాయణ బిఇడి కాలేజీలో శనివారం శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళలపై నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి టీమ్ జిల్లా ఇన్‌ఛార్జ్ నోడల్ ఆఫీసర్ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలపై లైంగిక దాడులపై విస్తృత అవగాహన కల్పించారు. మహిళలకు ఆత్మరక్షణ కిటుకులు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా యాప్స్ నష్టాల గురించి, శక్తి యాప్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు అందరూ శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా, ఏ సమయంలో నైనా శక్తి యాప్ ద్వారా పోలీసుల సాయం కోరవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ షేక్ అమీనా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జుట్టా

చాగల్లు : వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాగల్లు గ్రామానికి చెందిన జుట్టా కొండలరావు నియమితులవడంతో పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ పదవి రావడంతో పార్టీ అభివృద్ధికి పని చేయడంలో మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. పార్టీ అధినేత వైఎస్.జగన్, తనకు పదవి రావడానికి కృషి చేసిన పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జక్కంపూడి రాజాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

డిఎస్‌సి శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 28 గడువు

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

డిఎస్‌సి నోటిఫికేషన్ నేపథ్యంలో ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌కు ఎపికి చెందిన కాపు అభ్యర్థులకు (కాపు, బలిజ, తెలగా, ఒంటరి) మెగా డిఎస్‌సి 2025 ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి https://mdfc.apcfss.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 ఆఖరు తేదీ అని తెలిపారు.

సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో చర్చ

ప్రజాశక్తి – కొవ్వూరు

కొవ్వూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించారు. రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణ అభివృద్ధి, పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, వేసవికాలంలో తాగునీటి సరఫరా తదితర అంశాలపై మున్సిపల్ కౌన్సిల్లో చర్చించారు. కొవ్వూరు పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో పలు విషయాలను రూపొందించారు. 24-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో కొవ్వూరు పురపాలక సంఘం రెండో స్థానం సాధించడం పట్ల సచివాలయ అడ్మిన్‌లకు చిరు సత్కారం నిర్వహించారు. ఆర్థిక సంవత్సర నిధులతో పట్టణాభివృద్ధిలో పది అంశాలను చర్చించారు. కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

కెమికల్స్‌తో పండ్లను మగ్గబెడితే చర్యలు

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

రసాయనాయలతో పండ్లను మాగ బెట్టి విక్రయిస్తే అటువంటి వారిపై, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు హెచ్చరించారు. స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో రైతులు, వినియోగదారులు, వ్యాపారస్తులతో కృత్రిమంగా పండ్లను మాగ బెట్టడం ఆరోగ్యానికి హానికరమనే అంశంపై శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ సహజ సిద్ధంగా పండ్లను మాగ పెడితే ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి హానీ కలుగదని పేర్కొన్నారు. ఆ కోణంలో వ్యాపారస్తులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమంగా పండ్లను మాగబెట్టడం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు సహజంగా పండిన పండ్లను ఎంచుకోవాలని, రసాయనాలతో మాగ బెట్టిన పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా మాగబెట్టడం చాలా సాధారణమని, ఈ పద్ధతి వల్ల పండ్లలో హానికరమైన రసాయనాలు చేరి, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణవ్యధులు, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. జిల్లా ఆహార భద్రత అధికారి వి.రుక్కయ్య మాట్లాడుతూ వ్యాపారస్తులు నిషేధిత కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా పళ్ళను మాగ బెట్టితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సునీల్ వినయ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.సుజాత కుమారి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

అవార్డు అందుకుంటున్న సత్యసాయి గురుకులం ప్రిన్సిపల్ కూచిపూడి గుర్రయ్య

'శ్రీసత్యసాయి'లో విలువలతో కూడిన బోధన

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం రూరల్

ఉచిత విద్య, మానవతా విలువల బోధనతో ఎన్నో ఉఏళ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న శ్రీసత్య సాయి గురుకులం మోస్ట్ ప్రామిసింగ్, విజనరీ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుందని స్కూల్ కరస్పాండెంట్ అయోధ్యుల శ్యామసుందర్, ప్రిన్సిపల్ కె.గురయ్య తెలిపారు. ఈ నెల 25న బెంగళూరులో జరిగిన సభలో ప్రిన్సిపాల్ కూచిపూడి గుర్రయ్య ఈ అవార్డును అందుకున్నారని తెలిపారు. శ్రీసత్య సాయిబాబా ఆశీస్సులతో, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కృషితో ఉన్నత విలువలు, ఉత్తమ ఫలితాలతో ఈ అవార్డును పొందామని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

హామీలు అమలు చేయని ప్రభుత్వం

ప్రజాశక్తి–గోపాలపురం

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేటికీ పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత అన్నారు.. శనివారం గోపాలపురం కెవిన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే వారికి రూ.15 వేలు అమ్మ ఒడి అందిస్తామని హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటినుంచి కార్యకర్తలు, నాయకులు గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసి చంద్రబాబు అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైసిపిని అధికారంలో తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

సమావేశంలో మాట్లాడుతున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

వైసిపి మండల అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, ఎంఇపిపి ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పిటిసి కె.లలిత, కూసం రామ్మోహన్ రెడ్డి, ఎస్‌కె.వలీ, కురుకూరి ధనలక్ష్మి, వల్లభనేని సత్యనారాయణ, పిన్నమనేని చినబాబు, దుగ్గిరాల రమేష్ బాబు, వంగ మురళి, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, మడిచర్ల ప్రసాద్, అన్వర్ బాషా, సాలి వేణు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కమిటీలు

ప్రజాశక్తి – కొవ్వూరు

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారని పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అభినందన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షునిగా చిట్టూరి అన్నవరం, కొవ్వూరు మండల అధ్యక్షునిగా వెంపాటి సురేష్ కుమార్, తాళ్లపూడి మండల అధ్యక్షునిగా కొలిశెట్టి నాగేశ్వరరావు, చాగల్లు మండల అధ్యక్షునిగా మట్ట వెంకటరావు, పార్టీ జిల్లా సెక్రటరీగా జుట్ట కొండలరావు, జిల్లా అధికార ప్రతినిధిగా గంధం శేషసాయి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా నగలపాటి శ్రీనును నియమించినట్లు తెలిపారు. పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామ్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, కంటమణి రమేష్, తోట రామకృష్ణ, వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, సుంకర సత్యనారాయణ పాల్గొన్నారు

పరీక్షల కంటే జీవితం చాలా విలువైనది

ప్రజాశక్తి–చాగల్లు

విద్యార్థులు ఇటీవల పరీక్ష తప్పామనో అనుకొన్న మార్కులు రాలేదనో క్షణికావేశంతో ప్రాణాలు తీసుకోవడం బాధాకరం, పరీక్షల కంటే జీవితం చాలా విలువైనదని రిటైర్డ్ ఎంఇఒ కోడి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ పరీక్షలు రాసిన వారితో తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు మనోధైర్యాన్ని కల్పించాలని, ఒకసారి ఫెయిల్ అయిన మార్కుల శాతం తగ్గిన అభివృద్ధి చేసుకునే అవకాశాలను ప్రభుత్వ అవకాలను కల్పించాయని తెలిపారు. తర్వాత నెల రోజుల్లో మరొక అవకాశ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.

వైసిపి ఉపాధ్యక్షునిగా వీరమల్లు

ప్రజాశక్తి–పెరవలి

ఉసులుమర్రు చెందిన వీరమల్లు సత్యనారాయణ వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఆయన గ్రామంలో పలుమార్లు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపిపి సీతారామ్ ప్రసాద్, జెడ్‌పిటిసి కొమ్మిశెట్టి రామాంజిని, వైస్ ఎంపిపిలు మత్తల సుశీల, వేంద్ర శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన అశ్విని

ప్రజాశక్తి–పెరవలి

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని లక్ష్మణేశ్వరంలో ఉన్న ఫూలే గురుకుల పాఠశాలకు చెందిన పిట్టల వేమవరం గ్రామానికి చెందిన రావి అశ్విని పదో తరగతి ఫలితాల్లో 592 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించింది. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కె.శైలజ, పలువురు ఆమెను అభినందించారు.

మే డేను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి –దేవరపల్లి

139వ మే డేను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ పిలుపునిచ్చారు. శనివారం దేవరపల్లిలోని ఉండవల్లి కృష్ణారావు నివాసంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరపల్లి మండలంలో ప్రతి గ్రామంలోనూ సిఐటియు జెండాను మే డే సందర్భంగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్మిక కర్షిక ఐక్యత చాటే విధంగా మేడే సభలు సదస్సులు జరపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలు మారుస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల ఉపాధ్యక్షుడు అయినపర్తి శ్రీనివాసరావు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకురాలు దుగ్గిన మాణిక్యం, కె.రత్నాజీ, ఉండవల్లి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సేవల్లో క్లాప్ మిత్రలు

ప్రజాశక్తి–చాగల్లు

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్లాప్ మిత్రలు సేవలందించారని ఇఒపిఆర్‌డి ఆర్.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గృహ యజమానులు చెత్తను రోడ్ల పక్కన వేయరాదని, కాలువలు, డ్రైనేజీలలో వెయ్యరాదని, గ్రామపంచాయతీ క్లాప్ మిత్రల ఇంటికి వచ్చినప్పుడు వారికి మాత్రమే ఇవ్వాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ, పంచాయతీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మైకుల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి–చాగల్లు

చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర తన సిబ్బందితో చాగల్లు మెయిన్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. నందు అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. సుమారు 100 వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స్‌పై శనివారం పుష్కరాల రేవు వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి సి.నిర్మలా కుమారి, ఎడిలు షేక్ దిల్షద్, సిఐ అప్పారావు, డిఒ ఎస్.గణేశ్వరరావు, కె.సురేష్ పాల్గొని మాట్లాడారు. గోదావరి నదిలో చెక్క పడవలు, తెప్పలుపై చేపలు వేటాడే మత్స్యకారులకు తమ జీవన భృతి సాగించుకునేందుకు వలలకు తనిఖీ చేసి లైసెన్స్‌లను జారీ చేస్తామని తెలిపారు. ఈ లైసెన్సులను కేవలం చేపల వేటకు మాత్రమే ఉపయోగించాలని, ఇసుక రవాణా, మనుషులతో బోటు షికార్లకు, నిషేధిత వస్తువల రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు ఫిషింగ్ బోట్లను వినియోగించరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారి లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్టూ'నిజం'



కుంగిన ఏటిగట్టుతో ప్రమాదం..

ప్రజాశక్తి–తాళ్లపూడి

చిడిపి గ్రామ శివారు వద్ద కిందికి కుంగిన ఏటిగట్టు వద్ద ఏర్పడిన పెద్ద గొయ్యి కారణంగా భారీ ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు దృష్టి సారించాలని గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు కోరారు. ఈ ఏటిగట్టు మలుపు అంటేనే ప్రమాదాలకు సంకేతంగా నిలయంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన మండల మానవత శాఖ ఇదివరకు ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. అధికారులు తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టక పోవడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పర్యాయాలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఇసుక వాహనాల నుండి ఇసుక జారీ పడడంతో ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. ఎప్పటికైనా సంబంధిత అధికారులు ఏ విషయంపై దృష్టి సారించి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న ఏటిగట్టు గొయ్యి

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

కూటమిలో లుకలుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కూటమిలో లుకలుకలు మరోసారి బహిర్గతం అయ్యాయి. పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ సారథ్యం వహిస్తున్న నిడదవోలు నియోజకవర్గం అసంతృప్తులకు వేదికైంది. నిడదవోలు మున్సిపాలిటీలో తాజాగా జనసేన జెండా ఎగుర వేసిన విషయం విధితమే. పూర్వపు కొవ్వూరు నియోజకవర్గంలో వేదికైనా ఈ నియోజక వర్గం టిడిపి శ్రేణులకు కంచుకోటలా విరాజిల్లింది. కూటమి పొత్తులో భాగంగా గత ఎన్నికల్లో జనసేన చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఎటువంటి శషభిషలు లేకుండా జనసేన గెలుపుకోసం కృషి చేశారు. కందుల దుర్గేష్ స్థానికేతరుడైనప్పటికీ శేషారావు అంతా తానై నడిపించారు. కూటమి అభ్యర్థిని గెలిపించారు. ఎన్నికల అనంతరం మంత్రి వర్గ ఏర్పాటులో భాగంగా ఎంఎల్ఎ కందుల దుర్గేష్‌కు అదృష్టం వరించింది. పర్యాటక శాఖా మంత్రిగా అవకాశం లభించింది. అప్పటి నుంచి జనసేన నాయకుల దూకుడు పెరిగింది. మంత్రి దుర్గేష్ సైతం వారికి అడ్డుకట్ట వేయకపోవటంతో టిడిపి శ్రేణుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుని ప్రస్తుతం పంచాయతీ రచ్చకెక్కింది. ఈ పంచాయతీ తాజాగా మంత్రి నిమ్మల రామానాయుడు వద్దకు చేరింది. ఇరు వర్గాలను కలుపుకుని చర్చలు జరిపి రాజీ ప్రయత్నం చేశారు. అయితే ఏ మేరకు ఫలితాలు వస్తాయో వేచి చూడాల్సి ఉంది.

నత్తనడకన ధాన్యం కొనుగోలు

ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. కొనుగోలు కేంద్రాలు ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభించిన విషయం విధితమే. రైతుసేవా కేంద్రాలలో సమస్యలు వెంటాడుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో పాటు గన్నీ బ్యాగులు అందుబాటులో లేకపోవటం అవరోధంగా మారింది. మరోవైపు కౌలు రైతులను సిసిఆర్‌సి కార్డుల సమస్య వెంటాడుతోంది. ఫలితంగా కొనుగోలు కేంద్రాల మెట్లు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు అక్కడక్కడా కురుస్తున్న వర్షాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. రైతన్నల గుండెల్లో రైళ్లు పరిగెడ్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దళారులను ఆశ్రయించక తప్పడంలేదు.

ఠారెత్తిస్తున్న ఎండలు

భానుని ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు చేరాయి. దీంతో మధ్యాహ్నం ప్రజలు బయటకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రధాన కూడళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. చలివేంద్రాలు ఏర్పాటు చేయటంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు వెనుకపడ్డాయి. దీంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి ప్రజారోగ్యం కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలి.

అడ్మిషన్ల దందా షురూ

విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలలో అడ్మిషన్ల దందా మొదలైంది. ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా తూట్లు పడుతున్నాయి. ఎల్‌కెజీ విద్యార్థికి కనీసంగా రూ.20,000 ఫీజులు వసూలు చేయటంతో పాటు పుస్తకాలు, బస్‌ఛార్జీల పేరుతో మరో రూ.10,000 యథేచ్ఛగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. పదో తరగతి చదివించాలంటే పాఠశాలల స్థాయిని బట్టి రూ.50,000 నుంచి రూ.1,00,000 వెచ్చించక తప్పడం లేదు. ఇంటర్మీడియెట్ ఫీజులు సైతం ఆకాశాన్ని

తాకుతున్నాయి. నీట్, టార్గెట్ ఐఐటి తదితర పేర్లతో రూ.1,00,000 నుంచి రూ.1.50,000 చొప్పున వసూళ్లు జరుగుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ దోపిడీని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యువకుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక గణేష్ కాలనీకి చెందిన యువకుడు పిట్టా రాజేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానిక బ్రౌన్ పేటకు చెందిన కొందరు యువకుల ప్రవర్తనతో మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు యువకుని కుటుంబీకులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో బహిర్భూమికి వెళ్లిన రాజేష్‌పై దాడి చేసినట్లు కుటుంబీకులు ఆరోపించారు. స్థానిక వార్డ్ కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, స్థానిక నాయకులు కలిసి వివాదాన్ని సర్దుబాటు చేశారు. అయితే 25వ తేదీ రాత్రి జూనియర్ కళాశాల గ్రౌండ్లో డ్రింక్ బాటిల్లో గడ్డిమందు కలుపుకుని రాజేష్ తాగాడు. అనంతరం తాను గడ్డి మందు తాగినట్టు స్నేహితునికి ఫోన్ చేశాడు. దీంతో రాజేష్‌ను కుటుంబీకులు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదుతో శుక్రవారం రాత్రి స్థానిక పోలీసులు రాజేష్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, దీనిపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

ఉపాధి కూలీలకు గాయాలు

ప్రజాశక్తి - కొత్తపేట

ఉపాధి కూలీలు వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ సురేంద్ర తెలిపారు. మండల పరిధిలోని అవిడి శివారు చెప్పిడివారిపాలెం గ్రామం నుంచి పలువురు ఉపాధి కూలీలు పని నిమిత్తం వెళ్లారు. మార్గమధ్యలో చప్పిడివారిపాలెం హైస్కూల్ మలుపు తిరుగుచుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు కూలీలు గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కొత్తపేట

నిబంధనలకు విరుద్ధంగా మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తి నుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ. జి .సురేంద్ర తెలిపారు. శనివారం వానపల్లి శివారు రామ్మోహనరావుపేటలో కుంచె రమేష్ మద్యం అమ్ముతుండగా పోలీసులు దాడి చేశారు. అదే సమయంలో పోలీసులను చూసి ఆ వ్యక్తి పరారయ్యాడు. ఘటనా స్థలంలో రూ.20 వేల నగదు, 110 బాటిల్స్ అమ్మిన సొమ్ము రూ.6270 ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో అడిషనల్ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం నెలటూరు గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువతి ఆమె ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా శుక్రవారం వెళ్ళిపోయినట్లు, ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

సాంకేతిక అభ్యున్నతికి శిక్షణ దోహదం

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థులు సాంకేతిక పరంగా అభ్యున్నతి సాధించుటకు అటల్ టింకరింగ్ ల్యాబ్ బూట్ శిక్షణ దోహదం చేస్తుందని జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. గత 3 రోజులుగా స్థానిక జడ్పి బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకను వెలికి తీస్తూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భవిష్యత్తులో వచ్చే వివిధ పద్ధతులను వివరించారు.

ప్రతి పేదవానికీ అండగా ఉంటా

ప్రజాశక్తి - శంఖవరం

ప్రతిపాడు నియోజకవర్గంలోని ప్రతి పేదవానికి అండగా ఉంటానని వైసిపి నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలానికి చెందిన కొల్లు శివ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ట్రస్ట్ పక్షాన రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దడాల సతీష్, కొండపల్లి అప్పారావు, బొబ్బిలి వెంకన్నబాబు, తాటిపాక కృష్ణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - కరప

మండలంలోని పాతర్లగడ్డ గ్రామంలో సర్పంచ్ ఏసుబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బాబురావు ప్రకృతి వ్యవసాయం, ప్రయోజనాలను వివరించారు. 2025-26 సంవత్సరంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై రైతులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు బండారు లక్ష్మణరావు, చింత పద్దరాజులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఎల్. విజయలక్ష్మి, వివిఎ హాస్య, ఐసిఆర్‌పిలు మంగాదేవి, దుర్గాదేవి పాల్గొన్నారు.

28న పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ నెల 28న పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పాడా పీడీ ఎ.చైత్ర వర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పిజిఆర్ఎస్‌లో వినతులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

ఇకపై అనుమతులు సులభతరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన చట్టంతో ఇకపై గృహ నిర్మాణాలకు అనుమతులు సులభతరం కానున్నాయని కమిషనర్ ఎం.సత్యనారాయణ తెలిపారు. నగర పంచాయతీలో గృహ నిర్మాణం చేపట్టే యజమానులు జిఒ 20 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

పట్టణంలో మెప్మా బజార్

ప్రజాశక్తి - పిఠాపురం

పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను సిఎంఎం కె.వెంకటలక్ష్మి నిర్వహించారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ ప్రతినెల జరుగుతుందని, మార్కెట్ నందు మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్నరాజప్ప క్యాంపు కార్యాలయ రహదారి పనులను డిఇఇ ప్రకాశరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్స్ రూ.10 లక్షలతో ఈ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులను అసిస్టెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వరి పర్యవేక్షిస్తున్నారన్నారు.

ఆదిత్య యూనివర్శిటీకి మ్యూజిక్ అవార్డు

ప్రజాశక్తి - గండేపల్లి

గుర్తింపు బోర్డు వద్ద ఆదిత్య సిబ్బంది

ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం పురస్కరించుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదిత్య యూనివర్శిటి ఐపి అండ్ మ్యూజిక్ అవార్డును అందుకున్నట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. రూసా 2.0 ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'ఐపి అండ్ మ్యూజిక్ ఫీల్ ది మ్యూజిక్ ఆఫ్ ఐపి ఇన్ ఎపి అనే థీమ్‌తో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణలు, మేధో సంపత్తిపై అవగాహన పెంపొందించడంలో ఆదిత్య యూనివర్సిటీ చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు యూనివర్శిటీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమేష్ ఆదిరెడ్డి, డీన్. డాక్టర్ ఎంవి.రాజేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు జె.ఎర్రినాయుడు, పివిఎస్.మురళీకృష్ణ పాల్గొన్నారు.

CHANGE OF NAME OF FATHER

My Old Name with my Father's name as SALADI LAKSHMI NAGA LAHARI, D/o. SALADI SATYA SURYA PRAKASH, My New name and changed my father's name as SALADI LAKSHMI NAGA LAHARI, D/o. SALADI TIRUPATHI VENKATA SATYA SURYA PRAKASA RAO. My Father died on 02-12-2024. Hence Iam giving this publication for change of name of my father's since today onwards he is calling as **"SALADI TIRUPATHI VENKATA SATYA SURYA PRAKASA RAO"**

SALADI LAKSHMI NAGA LAHARI
D.No. 76-4-32/4, Gandhipuram-2, Rajamahendravaram Urban
E.G.Dist., Cell: 94930 51134

లింకు దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా (ప్రస్తుతం), కాకినాడ అర్బన్ మండలం, సిద్ధార్థ నగర్, రోడ్ నెం.3, JNTUK Backside డో.నెం.70-14-29/1ఎ కాపురస్తులు పెనుమల్లు వెంకట్రావు గారి భార్య **పెనుమల్లు వెంకట సూర్యనారాయణ** గారు యావస్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించి ది.18-06-2015వ తేదీన యు.కొత్తపల్లి మండలం, నాగులాపల్లి గ్రామ కాపరస్తులు చింతపల్లి చిట్టబ్బాయి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.3374/2015 (SRO పిఠాపురం) గల దస్తావేజునకు సంబంధించిన లింకు దస్తావేజు ది.22-07-1993వ తేదీ గల దస్తావేజు నెం.**2282/1993** (SRO పిఠాపురం)ను జిరాక్స్ నిమిత్తం ది.19-04-2025వ తేదీన కాకినాడ, సిద్ధార్థనగర్‌లో ఉంటున్న ఇంటి నుండి సర్వపరం సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది.

కావున పైన తెల్పిన లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు తెలియజేయగలరు.

పెనుమల్లు వెంకట సూర్యనారాయణ
W/o. వెంకట్రావు, డో.నెం.70-14-29/1
సిద్ధార్థ నగర్, కాకినాడ - 533 003
సెల్: 9493190971

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామం, దోర నెం. 3-220రు కాపురస్తులు గంగాపాత్రుని లేటు వెంకట్రావు గారి కుమారుడు గంగాపాత్రుని శివరామకృష్ణారావు గారు యావస్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టుకు సంబంధించి **Previous File No: VSPW00557790** గల పాస్‌పోర్టును ది. 20-4-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి కాకినాడ పెద్ద మార్కెట్‌లో గల సాయిబాబ గుడి దగ్గరలో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గంగాపాత్రుని శివరామకృష్ణారావు
S/o. (లేటు) వెంకట్రావు,
డోర్ నెం. 3-220
రామేశ్వరం గ్రామం, పెదపూడి మండలం
కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్,
సెల్: 9848620519

దస్తావేజు పడిపోయినది

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కేశనకుర్రు మండలం, ఐ.పోలవరం గ్రామ చెందిన శ్రీవత్సవాయి సుభద్ర దేవి, W/o. వల్లి సూర్యనారాయణ వర్మ అను నేను రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామంలో కె.ఎస్.ఆర్. కాంప్లెక్స్, మానస రెడ్డి టవర్స్, దోరు నెం.8-1243 ఇంట్లో నివాసం ఉంటున్నాను. ది.25-04-2025వ తేదీన నా స్వాధీనములో గల భూమికి గల దస్తావేజు ఒరిజినల్ జిరాక్సు తీయించుటకు రావులపాలెం సెంటరుకు వెళ్ళే సరికి నా ఒరిజినల్ దస్తావేజు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దస్తావేజు నెం.446/1980 రిజిస్టర్ అయి ఉంది. సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్ కు తెలుపగలరు.

శ్రీవత్సవాయి వెంకట సుభద్ర దేవి,
కె ఎస్ ఆర్ కాంప్లెక్స్, మానస రెడ్డి టవర్స్
దోర్ నెంబరు 8-1243, ఫోన్ 7013527960

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 230/2023
ఓ.ఎస్. నెం. 33/2016

బిట్వీన్:
యర్రా పద్మావతి ...పిటీషనర్/వాది
మరియు
చింతకాయల వెంకట్రామయ్య (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్

ఆర్-12: చింతకాయల రామలక్ష్మి, భర్త: లేటు సత్యనారాయణ మూర్తి, వయస్సు 50 సం॥లు, హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-13: చింతకాయల కె.ఎన్.ఎల్. సన్యాసి పాత్రుడు అనే సందీప్, S/o. లేటు సత్యనారాయణ మూర్తి, హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక నిరాకరించినందున సదరు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025వ తేదీన** వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరు అయి &, మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియజేసుకొనవలెను, లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 28-04-2025
శ్రీ కోర్టు వారి అనుమతితో
సలుగు కృష్ణ శేఖర్, అడ్వకేట్
లింగాలతోటకాలని, పాయకరావుపేట
అనకాపల్లి జిల్లా, సెల్ నెం. 9848354568

దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, జొన్నాడ గ్రామం కాపురస్తులు చిటికిన ఆదినారాయణ, S/o. రామస్వామి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించిన **దస్తావేజు నెం. 51/2010** ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన దానపట్టా దస్తావేజు ది. 20-4-2025వ తేదీన నా యింటి నుండి జొన్నాడ సెంటర్‌కు జిరాక్సు కొరకు వెళ్ళుచుండగా మార్గ మధ్యములో పడిపోయినది. కనుక యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

చిటికిన ఆదినారాయణ S/o. రామస్వామి
డోరు నెం. 3-116, మెయిన్‌రోడ్డు, జొన్నాడ
ఆలమూరు మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9490608498, 9177833467

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు.
IA NO.584/2024
IN
OS NO.35/2022

చింతాడ గిరినాథ్ .....వాది /పిటిషనర్
వర్సెస్
జొన్నలగడ్డ (చింతాడ) అనురాధ & మరికొందరు
.....ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To
R6) చింతాడ రుద్రప్రకాష్,
తండ్రి గిరినాథ్, డోర్ నెం.8-4-11,
తిరుమలరావు స్ట్రీట్, గాంధీనగర్,
కాకినాడ- 533004, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీ తండ్రిగారైన చింతాడ గిరినాథ్ గారు మరణించినారు. చింతాడ నాగమల్లేశ్వరి గారు మిమ్మల్ని వారసులుగా చేర్చమని పిటీషన్స్ వేసియున్నారు. గౌరవ కోర్టువారు ఐ.ఎ.నెం.584/2024 మీనోటీసు నిమిత్తం తేది. 01-05-2025 కు వాయిదా వేసియున్నారు. కావున పైనెంబరు దావా విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టువారి ఎదుట ఉదయం గం.10-30ని.లకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనగలరు, లేనియెడల మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 01-05-2025 ఇట్లు
కె.వి.రామాంజనేయులు,యం.కాం, బి.యల్.,
న్యాయవాది,
మొదటి అంతస్తు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9346422595.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు.
IA NO.583/2024
IN
OS NO. 35/2022

చింతాడ గిరినాథ్ .....వాది /పిటిషనర్
వర్సెస్
జొన్నలగడ్డ (చింతాడ) అనురాధ & మరికొందరు
.....ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To
R6) చింతాడ రుద్రప్రకాష్,
తండ్రి గిరినాథ్, డోర్ నెం.8-4-11,
తిరుమలరావు స్ట్రీట్, గాంధీనగర్,
కాకినాడ - 533004, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీ తండ్రిగారైన చింతాడ గిరినాథ్ గారు మరణించినారు. చింతాడ నాగమల్లేశ్వరి గారు మిమ్మల్ని వారసులుగా చేర్చమని పిటీషన్స్ వేసియున్నారు. గౌరవ కోర్టువారు ఐ.ఎ.నెం.583/2024 మీనోటీసు నిమిత్తం తేది. 01-05-2025నకు వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు దావా విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10-30నిఎలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు, లేనియెడల మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 01-05-2025 ఇట్లు
కె.వి.రామాంజనేయులు,యం.కాం, బి.యల్.,
న్యాయవాది,
మొదటి అంతస్తు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9346422595.

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.699/2023
ఓ.ఎస్. నెం. 33/2016

బిట్వీన్:
యర్రా పద్మావతి ...పిటీషనర్/వాది
మరియు
చింతకాయల వెంకట్రామయ్య (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్

ఆర్-14: చింతకాయల పాపయమ్మ, భర్త: లేటు శ్రీరామ మూర్తి, వయస్సు 77 సం॥లు, హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-16: చింతకాయల వెంకట రాజేశ్వరి, భర్త: లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 54 సం॥లు హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-17: చింతకాయల వెంకట ఫణి, తండ్రి: లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 30 సం॥లు హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-18: చింతకాయల వెంకట గంగా వికాష్, తండ్రి లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 28 సం॥లు హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక నిరాకరించినందున సదరు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025వ తేదీన** వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరు అయి &, మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియజేసు కొనవలెను, లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 28-04-2025
శ్రీ కోర్టు వారి అనుమతితో
సలుగు కృష్ణ శేఖర్, అడ్వకేట్
లింగాలతోటకాలని, పాయకరావుపేట
అనకాపల్లి జిల్లా, సెల్ నెం. 9848354568

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు.
IA NO.582/2024
IN
OS NO. 35/2022

చింతాడ గిరినాథ్ .....వాది /పిటిషనర్
వర్సెస్
జొన్నలగడ్డ (చింతాడ) అనురాధ & మరికొందరు
.....ప్రతివాదులు /రెస్పాండెంట్స్

To
R6) చింతాడ రుద్రప్రకాష్,
తండ్రి గిరినాథ్, డోర్ నెం.8-4-11,
తిరుమలరావు స్ట్రీట్, గాంధీనగర్,
కాకినాడ - 533004, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీ తండ్రిగారైన చింతాడ గిరినాథ్ గారు మరణించినారు. చింతాడ నాగమల్లేశ్వరి గారు మిమ్మల్ని వారసులుగా చేర్చమని పిటీషన్స్ వేసియున్నారు. గౌరవ కోర్టువారు ఐ.ఎ.నెం.582/2024 మీ నోటీసు నిమిత్తం తేది. 01-05-2025 నకు వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు దావా విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10-30నిఎలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు, లేనియెడల మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 01-05-2025 ఇట్లు
కె.వి.రామాంజనేయులు,యం.కాం, బి.యల్.,
న్యాయవాది,
**మొదటి అంతస్తు, గోల్డెన్ టవర్స